**కథ**

**యస్.శ్రీదేవి**

# కోడలొచ్చింది

**"ఇంకేంటి అహల్యా! వాసు పెళ్ళి కుదిరి పోయింది. కోడలొస్తుంది. అంతా తీరికే" ఫ్రెండ్సు అ న్నమాటలు పదే పదే గుర్తొచ్చాయి అహల్యకి. పెదాల మీద చిన్ననవ్వు విరి సింది.**

నిజమే! కోడలొస్తే యింటి బాధ్యతల నుంచి తనకి కొంతైనా విముక్తి. ముందో వార రోజులు పల్లెటూళ్ళో వుండే తన తల్లిదండ్రుల దగ్గరకి వెళ్ళి రావాలి. ఆ తర్వాత వరసపెట్టి అక్కాచెల్లెళ్ళందరి ళ్ళకీ వెళ్ళి తలో రెండు రోజులూ వుండాలి. ఢిల్లీలో వుండే అన్నగారూ, బొంబాయిలో వుండే తమ్ముడూ ఎప్పుడూ అంటూ వుంటారు.

వాళ్ళు రమ్మనీ అంటారు. ఇక్కడ భర్తా, పిల్లలూ వెళ్ళమనీ చెప్తారు. కానీ తనే వెళ్ళలేదు. వెళ్ళినా ఒక్కరోజు మించి వుండలేదు. ఏవో అజ్ఞాత బంధాలు తనని వుండనివ్వవు. ఇక్కడ యిబ్బంది పడుతున్నారేమో వేళకి వండుకున్నారో, తిన్నారో లేదో, ఎన్నో సందేహాలు. అంతా కలిసే వెళ్దామనుకుంటే భర్త చేసేది ప్రైవేట్ ఆఫీసులో. ఎప్పుడూ లీవు దొరకదు. మరోవైపు పిల్లలు చదువులు. వాసు భార్యొస్తే యింటి బాధ్యత ఆమెకి వదిలిపెట్టి తను నిశ్చింతగా వెళ్ళి రావచ్చు.

ప్రపంచం చాలా అందంగా అనిపించిదామెకి. ఆ ఆనందంలోనే పొయ్మికి పెట్టిన పోపు మాడిపోయిందని గుర్తించి, అదంతా పారేసి మళ్ళీ ఫ్రెష్‌గా నూనె వేసి స్టౌమీద పెట్టింది. చిరాకుపడకుండా.

''స్నేహా! ఫ్రిజ్‌లోంచీ పచ్చిమిరపకాయలు, కరివేపాకు తెచ్చివ్వవే'' అంది కూతురితో. పిల్ల ఓ చేత్తో నోట్సూ మరో చేత్తో తల్లి అడిగినవి తీసుకు వచ్చి, వాటిని ఆవిడకిస్తూ-

''ఇంకెంతమ్మా! వదినొస్తే నేనింక వంటింట్లోకి అడుగే పెట్టను.'' అంది. తల్లి చెప్పే చిన్న చిన్న పనులూ, కోరే సహాయాలూ స్నేహకి నచ్చ తెప్పిస్తాయి. తను సీరియస్‌గా చదువుకుంటున్నప్పుడైతే కోపం కూడా వస్తుంది. ఇంటిపనంతా నిలబడి అవలీలగా చెయ్యగలిగే తల్లి స్టౌదగ్గర్లోంచీ గ్లాసిమ్మనో, ఫ్రిజ్‌లోంచీ యిలాంటి వస్తువులు తెమ్మనో చెప్పడం వింతగానూ అనిపిస్తుంది. ఒక్కర్తీ వుండటం చేత వంటింట్లో బోరుకొడ్తుందేమో వదినొస్తే మంచి కంపెనీ అనుకుంది.

''ఆ వదిన కోసమే నేనూ చూస్తున్నాను లేవే. నా గదిలో పుస్తకాలన్నీ చిందరవందరగా వుంటాయని నాన్నగారు కోప్పడుతుంటారా, అమ్మేమో తనకి తోచినట్టు సర్దేస్తుందా. తర్వాత నాక్కావల్సినవి దొరక్క నేను పడే తిప్పలు మీకేం తెలుసు? వదిన పోస్ట్‌గ్రాడ్యుయేట్. నా రూమ్ ఛార్జి తనికిచ్చేస్తాను'' అన్నాడు మహరి అప్పుడే అక్కడికొస్తూ.

అందరి మాటలూ వింటుంటే నవ్వొచ్చింది ప్రసాదరావుకి అలాగే నవ్వొచ్చి పెదాలనీ, మనసునీ పలకరించిన మరో వ్యక్తి వాసు. కాబోయే పెళ్ళికొడుకు. కోడలొస్తుంది, కొడుకు జీవితంలోకి వసంతం... అనుకోవడం లేదెవరూ. ఎవరి బాధ్యతల్ని వాళ్ళు చిలక్కొయ్యకి తగిలించినట్టు ఆమె భుజాన తగిలించి వూపిరి పీల్చుకుందామనుకుంటున్నారు. ఇంతకీ ఆమెగారి ఆకాంక్షలేమిటో!

వాసుకి సెటిలైన అమ్మాయి సృజన. చామనచాయలో మృదుత్వం, దృఢత్వం సమపాళ్ళలో కలిపినట్టుంటుంది. చదువుకుంది. జాబ్ చేస్తోంది. పెళ్ళి చూపులప్పుడు వాసుతో బోల్డుగా తన యాంబిషన్స్ చెప్పింది. వాళ్ళది యిదే వూరు. ట్రాన్స్‌ఫర్ల సమస్య లేదు. చాలా యిష్టపడి వప్పుకున్నాడు వాసు.

అహల్యా, ప్రసాదరావూ కొంచెం చర్చించుకున్నారు. జాబ్ చేస్తున్న అమ్మాయిగాబట్టి, హౌస్‌వైఫ్‌గానే వుండిపోయిన అహల్యతో కలవగలదా లేదనా అనేది వాళ్ళయిన ప్రశ్న. అదే ప్రశ్నని భార్యవైపునుంచీ కూడా వేసుకున్నాడు. తేలిగ్గా కొట్టిపారేసింది అహల్య భర్త సంశయాలని.

''ఈరోజుల్లో ఎందరు ఉద్యోగాలు చెయ్యటం లేదు? అలాగే కోడలూను. మనకేమంత ఆస్తిపాస్తులున్నాయని పిల్లలకి ఎంత మిగిల్చివ్వగలం? ఇద్దరూ వుద్యోగస్తులైతే మననుంచీ ఆశించరు'' అంది.

ఆఖరికి అందరూ కలిసి ఓకే చేసారు.

★ ★ ★

వాసు పెళ్ళి అవనే అయింది. కొత్తకోడలింకా పాతబడనే లేదు. ఆఫీసుకి తయారైంది.

''అదేంటమ్మా.. పదహార్రోజుల పండుగయే దాకానేనా వుండవా?'' తెలతెల బోతూ అడిగింది అహల్య.

''ప్రొబేషన్‌లో వున్నాను కదండీ! లీవు పీరియడ్‌కి ప్రొబేషన్‌ని పొడిగిస్తారు. అందుకే ఎక్కువ పెట్టలేదు'' అంది సృజన.

అహల్య యింకేదో అనబోతుంటే ప్రసాదరావు కలగజేసుకున్నాడు. ''వెళ్ళి జాయినవనీ. ప్రొబేషనరీ పీరియడ్లో లీవులు పెట్టడం అంత మంచిది కాదు'' అన్నాడు.

సృజన వెళ్ళిపోయింది. వాసు వెళ్ళి డ్రాప్ చేసి వచ్చాడు. మళ్ళీ ఆమె రావటం ఆరింటికి. వస్తూనే వాడు పిక్చర్ ప్రోగ్రాం పెట్టాడు. ఫ్రెండు భార్యతో వెళ్తూ వీళ్ళనీ రమ్మన్నాడట. తిరిగొచ్చేసరికి రాత్రి పదిన్నర. అప్పుడొచ్చి అన్నం పెట్టుకుని తిన్నారు.

అహల్యకి కొద్దిగా అసహనంగా అనిపించింది. అదెందుకో అర్థం కాలేదు.

★ ★ ★

పొద్దున్న ఆరింటికి లేస్తుంది సృజన. ఒక్కొక్కసారి ఆరున్నర కూడా ఔతుంది. లేచి, గబగబ స్నానం చేసి వంటింట్లోకొస్తుంది. అప్పటికే అహల్య లేచేసి వుంటుంది. స్టౌమీద ఒకవైపు పొగలు చిమ్ముతున్న పాలు, మరోవైపు హిస్సుమంటూ కుక్కరూ వుంటాయి.

''అయ్యో! మీరు కుక్కరు పెట్టేసారా? నేనొచ్చేదాన్నిగా, ఆగకపోయారా?'' అంటుందేమోనని ఆశిస్తుంది అహల్య. అంతేకాదు మర్నాటినుంచీ తనకన్నా ముందే లేచి వంటింట్లో కనిపిస్తుందని కూడా అనుకుంటుంది.

ఊహూ. అలాంటిదేం జరగదు. కామ్‌గా మిగిలిన పని అందుకుంటుంది. గబగబ అయిందనిపించి, వాసుకి పెట్టి, తను తిని బైట పడ్తుంది. ఆరింటికి వచ్చాక కొద్దిసేపు వాళ్ళ గదిలో రిలాక్సై, స్నానం చేసి ఆ తర్వాత తీరిగ్గా వంటగదిలో అడుగుపెట్టేసరికి సగం వంటైపోయి వుంటుంది. అప్పుడూ ఏమీ మాట్లాడదు. తన పద్ధతీ మార్చుకోదు.

రాత్రి పదింటికి వాళ్ళ గదిలో లైటు ఆరిపోతుంది. మళ్ళీ పన్నెండింటికి వెలుగుతుంది. రెండింటిదాకా. అంతరాత్రి వేళ అంతసేపు లైటేసుకుని ఏం చేస్తుంటారో అర్థమవదు అహల్యకి. మధ్యలో మాటలు వినిపిస్తుంటాయి సన్నగా.

ఏం చేస్తుంటారు? టీవీ చూస్తుంటారా' కబుర్లు చెప్పుకుంటుంటారా?

ఉదయం సృజన లేచేసరికి ఆరుదాటి 'తోంది తరుచుగా.

''ఈ పిల్ల పద్ధతి నాకేం నచ్చలేదండీ! ఎ తకాలం కొత్తకోడలు? చకచక నాలుగు పనులూ ి సుకుపోవాలిగానీ అంతా నా వంతన్నట్టు తూ' తూచి చేస్తుంది. ఐనా అర్థరాత్రేం కబుర్లుం ాయి? పొద్దున్నేమో ఏడింటిదాకా లేవకపోవ ం..పరాయింటికొచ్చిన ఆడపిల్ల యిలాగేనా వు డటం? బుద్ధుండద్దా ఆ తల్లికి? ఇదేం పెంపకం '' ప్రసాదరావుతో అనేసింది అహల్య.

కోడలొస్తుంది, బాధ్యతలు తగ్గుతా ు, సరదాలు పెరుగుతాయనుకుంటే అక్కర ు రాని చుట్టంలా వచ్చిపడింది. అదే చాకి , అదే బాధ్యత. ఉక్రోషంతో ఆమెకి కళ్ళలో నీ ్ళు తిరుగుతున్నాయి.

''ఏవో పనులు చేస్తూనే వుం కదా, అహల్యా?'' అన్నాడు ప్రసాదరావు సర్ది ్తూ.

''ఊహు. నాకిదేం నచ్చలేదు. నేను ేచేసరికి తను వంటింట్లో వుండాలిగానీ, నేను పనంతా చేసుకున్నాక తను తిప్పుకుంటూ రావ ం కాదు సాయంత్రం మాత్రం? రాగానే కాళ్ళు క ీసుకుని వంటింట్లోకి ఎందుకు రాదు?''

''తొందరపడకు'' హెచ్చరించాడు ప్రసాదరావు. తను అనుకున్నట్టే జరగడం అతనికి బాధని కలిగించింది.

★ ★ ★

''ఇంట్లోపని, ఆఫీసులో పని, అ ైన ఈ ఎగ్జామ్స్..అసలు పాసౌతానా? ఊహు. నా వల్ల కావటం లేదు. కొద్దిరోజులు మా మ్మావాళ్ళింట్లో వుంటాను. కనీసం ఎగ్జామ్స్‌దా ..''

కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా అం సృజన. నిన్న మొన్నటిదాకా ఏ బాధ్యతలూ ేకుండా పెరిగి, ఒక్కసారి యింతమంది మధ్య ్చి పడేసరికి గిజగిజలాడిపోతోంది. ముఖ్యంగా అహల్య తనని దోషిలా చూడటాన్ని తట్టు ేకపోతోంది. అమ్మ, పిన్ని, మేనత్తలు వీళ్ళ ప్రేమని మాత్రమే చూసిన ఆమెకి యిక్కడ ఎదురౌతున్న టఫ్‌నెస్ గాయపరుస్తోంది. తన . పెద్దగా పనులు రావు. కుక్కరు పెట్టడం, కొన్ని కూరలు చెయ్యటం, సాంబారు చెయ్యటం వ ు. అదీ పెళ్ళికి ముందే నేర్చుకుంది. తనక ్చినవేవో చేస్తూనే వుంది. టైం చాలటం లేదు.

సృజన అన్న ఆ కొద్ది మాటల్లోనూ ఉ ు ఆంతర్యాన్ని విన్నాడు వాసు. ''అమ్మావాళ్ళి మాట్లాడతాను'' అన్నాడు మృదువుగా దగ్గరికి ీసుకుని.

పెళ్ళికి ముందు తనింట్లో జరిగిన చర ్లు గుర్తొచ్చాయి. అప్పుడే తల్లిలో అసంతృప్తి ఛా లు కనిపిస్తున్నాయి. ఆవిడ ఆశించినట్టు కోడలు యింటిని అ ుకుపోవడం లేదని. ముప్పయ్యేళ్ళుగా యిం ీకీ వంటకీ అంకితమైపోయిన ఆవిడ అలా ఆశించడంలో తప్పు లేదు. మరి సృజన? ఇం ్లోనూ ఆఫీసులోనూ ఎంత కని చెయ్య ుదు? అందులోనూ పెళ్ళైన కొ ్తరో? ఆమె పుట్టింట్లో యిద్దరూ ఆడపిల్లలే చదువూ, వుద్యోగం, కెరీర్ అనే యాంబిషన్తో పెంచారు. ఇ ్లు, పనీ అని కండిషన్ చెయ్యలేదు.

పెళ్ళి చేసుకోవటంతో సరికాదు, యింకా పెద్ద



బాధ్యతేదో తనపైన ప్ప ందనిపించింది వాసుకి.

★ ★ ★

''ఇప్పుడది పుట్టింటికి దేనికిరా?'' తెల్లబోతూ అడిగింది అ. ల్య.

''ఎగ్జామ్సు ్ర యమ్మా!'' అన్నాడు వాసు.

అతని మా ులింకా పూర్తి కానేలేదు. విరుచుకు పడింది. '' ్పుడంత కొంపలంటుకుపోయే ఎగ్జామ్సేం వు ్నాయి? తర్వాత రాసుకోమ్మను. పెళ్ళై ్ర. అత్త ారింటికొచ్చిందా లేక హాస్టలుకొచ్చిందా?''

''తనది టెంపరరీ పోస్టింగ్. ప్రొబేషన్లో వుంది. అది పూర్తై ఈ పరీక్ష రాస్తే రెగ్యులరౌతుంది. కేడర్ ఎగ్జామ్స్ు రాయ ంటానికి ఎలిజిబులిటీ వస్తుంది'' నచ్చజెప్పబోయాడు వాసు.

''ఐతే?''

''వాళ్ళింట్లోనైతే శ్రద్ధపెట్టి చదవచ్చని..''

''ఇక్కడేం కష్టమొచ్చిందట? తిని కూర్చోవడమేగా? ఆ తిండి కూడా మంచం దగ్గరకే పంపించమనా?'' అహల్య బైట పడిపోయింది. వాసు నిర్విణ్ణుడైపోయాడు. అది సృజన ఇంట్లోలేని సమయం.

# కొత్త బంధం

ఈషా డియోల్‌కి ఇప్పుడో ఫ్రెండ్ ద... కాడు. అతనితో ఆమె చెట్టాపట్టాలేసు... తిరుగుతోందని వదంతులొస్తున్నాం. అయితే ఇవి వదంతులు కావని తెలియ...చ్చింది. ఆమె ఇప్పుడు శాంటినో ఆ... అబ్బాయితో తిరుగుతోందిట. ఇంతకీ శాంటినో ఎవరు? డినోమోరియా సో...రుడు. వీరిద్దరు కలిసి యాడ్స్, వీడియ... ఆల్బమ్స్‌లో కనిపిస్తున్నారు. ఈ సంగ... అడిగితే 'అవును మేమిద్దరం మం... ఫ్రెండ్స్. అన్నట్టు శాంటినో మమ్మీకి కూ... మంచి ఫ్రెండే' అంటోంది ఈషా. అన్న... ఈ ఇద్దరూ డినో కొత్త రెస్టారెంట్‌లో ఎ...వగా కలుస్తున్నారట.



ప్రసాదరావు వెంటనే జోక్యం చేసుకున్నాడు. ''వాసూ! నీకెలా మంచిదనిపిస్తే అలాగే చెయ్యి. నువ్వేం చిన్నవాడివి కాదు. పెళ్లయిన వాడివి. అన్నిటికీ మమ్మల్నడగడం దేనికి?'' అన్నాడు.

వాసు తలొంచుకుని వెళ్లిపోయాడు. ఈ పరిస్థితుల్లో సృజనని కొంత కాలం తల్లికి దూరంగా పంపడమే ఉత్తమం అనిపించింది. లేకపోతే మనసులు విరుగుతాయి. తన లేడీ కొలీగ్స్‌కి అత్తలంటే ఎంత ద్వేషమో అతనికి తెలుసు. అలాగే అత్తగార్లయిన కొలీగ్స్ కోడళ్ల మీద వొలకబోసే అక్కసూ తెలుసు. తనింట్లో కూడా అంతేనా? దిగ్భ్రాంతిగా వుంది.

''అహల్యా! నువ్వేం మాట్లాడుతున్నావో ...నుతుండే మాట్లాడుతున్నావా?'' భార్యని మందలించాడు ప్రసాదరావు. అతనికి కోడల్ని చూస్తే ముచ్చటేస్తుంది. ...శ చదివి, కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో నెగ్గుకొచ్చి ఉద్యోగం సంపాదించుకుంది. వాసూ, హరి, స్నేహలకి ఆ అమ్మాయికీ తేడా కనిపించదు. పైగా ఆమె పనుల్లో నిర్దుష్టత కనిపిస్తుంది. ఒక్క క్షణం కూడా వేస్టవనివ్వదు. పని, చదువు, ఆఫీసు, ..., టీవీ, పేపరు... ఇలా దేనికది కంపార్ట్‌మెంటలైజ్ చేసుకుంది. అహల్యలో ఎందుకామెపట్ల ద్వేషం మొదలైంది? సాంప్రదాయిక వైరమా లేక అసూయా?

భర్త మందలింపుతో తనని తను నిగ్రహించుకుంది అహల్య. అతని ముందు తన అసంతృప్తిని పరిచింది. ''ఇదేమిటి? కోడలొస్తే నాకు కొంత ఆసరా అవుతుందనుకున్నాను. ఓ కొడుకుని నాకు దూరంగా తీసుకుపోవడమా, తను నాకు చేసే సాయం?'' అంది.

అతను చిన్నగా నవ్వాడు. ''ఎదుటివారి నుంచీ ఆశించడం, వాళ్లకి మనం ఏదో ఇవ్వాలనుకోవడం- ఈ రెండూ చాలా సమస్యల్ని సృష్టిస్తాయి. అహల్యా! కోడలు తీసుకోవడానికి నీకున్న బాధ్యతలు ఏమిటి? ఆ అమ్మాయికి లేనివేమిటి? నీ చేతిలో పనంతా పెట్టుకుని నిన్ను కూర్చోబెట్టి చెయ్యాలని ఆశించావు. తను చేసే విధంగా నువ్వు చేయించుకుంటావా? కెరీర్ అనే కేంద్రం చుట్టూ తిరిగే ఆ పిల్లకి ఇంత ఇల్లూ, ఇన్ని సామాన్లూ, ఇన్ని పనులూ అవసరం లేదు. ఏదో ఇంత వండుకుని ఆఫీసుకు పరిగెత్తటం, తిరిగొచ్చాక ఓపికుంటే మళ్లీ వంట.. లేకపోతే బయట తినటం..''

''తనొక్కర్తేనా ఉద్యోగం చేస్తోంది?'' మధ్యలోనే ఆపి ఉక్రోషంగా అడిగింది. ''ఏదో ఓ వుద్యోగం వుంది. ప్రమోషన్లవీ వాసు చూసుకుంటాడు. తనకెందుకవన్నీ?''

ప్రసాదరావుకి నవ్వూ, కోపం రెండూ వచ్చాయి. భార్యది అజ్ఞానమో, మూర్ఖత్వమో అర్థమవలేదు. తన అడుగులకి మడుగులొత్తడానికి కోడలు ప్రమోషన్లవీ వదులుకుని కూర్చోవాలని ఆశిస్తోంది.

''చచ్చేదాకా ఈ చాకిరీ నాకు తప్పదులెండి. అదేగా మీరు చెప్పేది? ఆవిడగారు సింగారించుకుని ఆఫీసుకెళ్లి కూర్చుంటుంది. నేనేమో అన్నీ అమర్చిపెడతాను'' అంది తనే మళ్లీ.

ప్రసాదరావు సూటిగా చూసాడామెని. ''ఎవరికి చేస్తున్నావు నువ్వు? నీ కుటుంబానికి చేస్తున్నావు. నీ భర్తకీ పిల్లలకీ చేస్తున్నావు. నీ బాగు కోసం చేస్తున్నావు. ఎవరో బైటిపిల్లొచ్చి ఈ బాధ్యతలన్నీ నెత్తిన వేసుకోవాలనే కోరికేంటో నాకు తెలీడం లేదు. అహల్యా! ఇంట్లో వుండి నువ్వేదో కష్టపడిపోతున్నాననుకుంటున్నావు. ఈ వుద్యోగంతో నేనూ విసిగిపోయాను. పెళ్లీ పిల్లలూ కుటుంబం- అనేవి...నీ స్వేచ్ఛని ఎలా అరికట్టాయో, నా విషయంలోనూ అంతే చేసాయి. అహల్యా! నువ్వీ పనులు చెయ్యాలిగానీ ఇలాగే చెయ్యాలనిగానీ నీ పుట్టింటికీ, అన్నదమ్ముల దగ్గరకీ వెళ్లొద్దనిగానీ నేనెప్పుడూ నిర్దేశించలేదు. నీకు నువ్వే కొన్ని స్టాండర్డ్స్ పెట్టుకున్నావు. కొన్ని బంధాలు వేసుకున్నావు. ఈ పనులు ఈ పద్ధతిలోనే చేస్తాననుకున్నావు. నువ్వెళ్తే ఇక్కడంతా అస్తవ్యస్తం అవుతుందేమోనని భయపడ్డావు. నీ జీవితాన్ని నీకు తోచినట్టు గడిపావు. అలాంటి స్వేచ్ఛ సృజనకీ ఇవ్వు. నువ్వు ఇవ్వకపోయినా వాళ్ల స్వేచ్ఛని వాళ్లు వదులుకోరు. భార్యాభర్తలమధ్య అనుబంధాన్ని పెరగనీ. వాసుని బట్టి నువ్వుగానీ నిన్నుబట్టి వాసు కాదు'' అనేసి ప్రసాదరావు కూడా వెళ్లిపోయాడు.

లోపల స్నేహ, హరితో అంటోంది-

''వదిన పాపం మంచిది కదన్నయ్యా! అమ్మెందుకని ఇలా మారిపోయింది? మననేమో చదువు చదవమని అంటుంది. వదిన చదువుకుంటుంటే ఇలా మాట్లాడుతోంది''

''పెళ్లయ్యాక చదువులూ, ఎగ్జామ్సూ అంటే ఎలా కుదురుతుందే? చిన్నపిల్లవి నీకు తెలీదివన్నీ. అమ్మ మనకోసం ఎంత కష్టపడుతోంది? ఆమెనలాగే కష్టపడమని ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోతే ఎలా?'' అన్నాడు హరి.

కోడలొచ్చి తనకి ఆసరా ఇస్తుందనే కోణంలోంచీ కాక ముగ్గురు పిల్లల్నీ లైఫ్‌లో సెటిల్ చేసేస్తే తనకి విముక్తి అనే దిశగా అహల్య ఆలోచించి వుంటే ఈ అసంతృప్తి వుండేదికాదు.

★ ★ ★

ఆరోజు సాయంత్రమే వాసు సృజన పుట్టింట్లో వదిలి వచ్చాడు. రాత్రి ఇంట్లో తల్లితో సరదాగా మాట్లాడలేకపోయాడు. అప్పటిదాక ఆమెపట్ల అతనికిగల వున్నతాభిప్రాయాల మూలాల్లో కదిలాయి. మరో తల్లి కూతుర్లై సృజనని తన సంతానంలో కలుపుకోలేకపో తోంది. ఏమిటి, మగవాడు పెళ్లి ద్వారా పొందేది భార్య సంతోషంగా వుంటేనే అతడి నిజనమై ఏమసదల. కానీ ఆమె ఆశయాలు అతని తల్లి పట్టవు. ఇద్దరికీ సమన్వయం లేదు. ఏది తన నిజమైన కుటుంబం? తల్లీ తండ్రీ నిర్మించుకున్న కుటుంబంలో తను, సృజనా భాగమా లేక తామిద్దరూ వేరే కుటుంబమా అనేది తేల్చుకోవలసి పరిస్థితి.

'అన్నయ్య మారిపోయాడు' అనుకున్నాడు హరి తన వరకూ తను. వాసుతో ఫ్రీగా మాట్లా లేకపోయింది స్నేహ.

ఆ రాత్రి అహల్యకి సరిగా నిద్రపట్టలేదు. ఎన్ని ఆలోచనలు! తన మాట కాదని వాసు సృజన పుట్టింట్లో దింపి రావటం హద్దు గీత గీసినట్ట పించింది... ఇంకా?

సృజన తిరిగొచ్చాక కూడా తన విషయంలో పెద్దగా మార్పేదీ వుండదన్న విషయం లీలగా స్ఫురించింది అహల్యకి. ఈ టెస్టు పాసవుతుంది ఇంకా కొన్ని టెస్టులు ఎదురుచూస్తుంటాయి అవి రాస్తుంది. ప్రమోషన్లొస్తాయి. కెరీర్.. దాని నిరంతరం ముందుకు తీసుకెళ్లాలి. ఈమధ్యలో ఎప్పుడో తీరిక చేసుకుని ఓ పాపనో బాబునో కంటుంది. ఆ పాపో బాబో పెద్దయి స్కూలుకె దాకా తమతో కలిసుంటారేమో! అదేనా తను మంచిగా వుంటేనే. లేకపోతే వేరే వెళ్లిపోతార పిల్లల్ని పెంచడానికి తను కాకపోతే ఆమె త వుంది. కాకపోతే క్రెష్‌లున్నాయి. అంతేనా, పెళ్లి నుంచి తాము పొందబోయేది? తలుచు కుంటే గుండె చిక్కబట్టినట్టు అయింది అ ల్యకి.

పక్క మంచం మీద వున్న ప్రసాదరావు భార్య అవస్థ అంతా గమనించాడు. "వాసు పెళ్లి ముందు నీకెలాంటి కష్టాలూ వుండేవి కాదు కుంటా. నువ్వేడవడం నేనెప్పుడూ చూడలేదు" అన్నాడు వ్యంగ్యంగా. అహల్య తీవ్రంగా గాయ డింది.

★ ★ ★

సృజన తోడు లేకపోవడం వాసుకి వెలితిగా అని స్తోంది. ఆమె ఎప్పుడు తిరిగొస్తుందా అనే ఆత్ర అతన్ని నిలవనివ్వటం లేదు. అత్తగారింటి చక్కర్లు కొడుతున్నాడు. అలా వెళ్లినప్పు ఒక్కొక్కసారి అక్కడే భోజనం చేసి వస్తున్నాడు. అది అహల్య అసహనాన్ని పెంచుతోంది. వా

వాడు సాంప్రదాయిక స్థాయి నుంచీ స్మార్ట్ లైఫ్ పార్టనర్‌గా ఎదగడాన్ని కూడా ఆమె గుర్తించడం లేదు. అసలా ప్రక్రియ ఒక్కొక్క తరంలోనూ కొద్ది కొద్దిగా జరుగుతూ వస్తోంది. ఏ తరం తల్లికి ఆ తరానికే తన కొడుకు మారిపోయినట్టనిపి స్తోంది. తమ భర్తల్లో వచ్చిన మార్పు మాత్రం వాళ్లు గుర్తించడంలేదు. అహల్య దీనికి మినహా యింపు కాదు.

సృజన తల్లితో అత్తగారింటి గురించి చెప్పింది. ఆవిడకేంటో నా పని ఇష్టంలేనట్టు వుంటుంది. నేనేం చేసినా తప్పే కనిపిస్తుంది. వాసుకి నా గురించి ఏవో చెప్తుందనుకుంటా. ఒక్కో సారి అతను మూడీగా వుంటాడు. ఎందుకమ్మా అంత ఇష్టంలేకుండా పెళ్లి చెయ్యడం" అంది కన్నీళ్లతో.

"పెళ్లవగానే ఆడపిల్ల పరాయిదవుతుందని ఓపెన్‌గా ఒప్పుకుంటా. మగవాడి విషయంలో కూడా అదే నిజమైనా అలా ఒప్పుకోలేరు. అతనింకా తన కొడుకే తన చెప్పుచేతల్లోనే వుండాలని ఆశిస్తారు. క్రమంగా అర్థమయ్యేదాకా సంఘర్షణ తప్పదు" అంది సృజన తల్లి. ఆవిడ కూడా అత్త చేతిలో ఆరళ్లు పడ్డదే.

వాసు ప్రేమ పట్ల సృజనకెలాంటి సందేహం లేదు. కానీ దాని మీద అత్తగారి ప్రభావం ఎంత వుంటుందనేదే ఆమెని భయపెడు తుంటుంది.

★ ★ ★

ఆఖరి పరీక్ష అవగానే తనే వెళ్లి సృజనని తీసుకొచ్చేసాడు వాసు.

"మంచి రోజు చూసుకుని మేమే తీసు కొచ్చి దింపుతాం" అని సృజన తల్లితండ్రులు చెప్పినా వినలేదు. ఇంకొక్క క్షణం కూడా ఆమెని వదిలిపెట్టి వుండలేని స్థితి కొచ్చేసాడు.

ఇంటికి రాగానే అహల్య అననే అంది- "ఏమ్మా మీ వాళ్లకి సాంప్రదాయం, పద్ధతీ ఏమీ తెలీవా? లేకపోతే అలాంటి పట్టింపులేం లేవా? మొదటిసారి వెళ్లావుకదా, పెద్దవాళ్లు వెంటబెట్టుకుని రావాలన్న కనీసపు మర్యాద కూడా లేదా?" అని.

"మీ అబ్బాయే వద్దన్నారండీ!" సృజన మామూలుగా అనేసింది. అహల్య అహం దెబ్బ తింది. విసురుగా వెనక్కి తిరిగి లోప లికి వెళ్లిపోయింది.

ఇది చూసిన ప్రసాదరావు ఒక కచ్చితమైన నిర్ణయానికొచ్చేసాడు.

★ ★ ★

"ఇప్పుడు లీవెందుకు పెట్టారు?" ఆశ్చర్యంగా అడిగింది అహల్య.

"కొద్దిరోజులు ఇద్దరిల్లకీ తిరిగొద్దాం.

## ఎందుకో?

సినిమా ఫంక్షన్లు, ఇతర పార్టీల్లోనే తారల అసలు స్వరూపం బయటపడు తుంది. మామూలుగా, రిజర్వ్‌డ్‌గా ఉండే తారలు ఒక్కోసారి రెచ్చిపోతుంటారు. వీరి గురించి బాగా తెలిసినవారు వీరి ప్రవర్తన చూసి ఆశ్చర్యం చెందుతుంటారు. అందాల తార భూమిక మొన్నామధ్య జరిగిన ఓ అవార్డుల ఫంక్షన్లో తెగ ఎంజాయ్ చేసిందిట. స్టార్ స్క్రీన్ అవార్డుల ఫంక్షన్‌కి వచ్చిన భూమిక సయీఫ్ అలీఖాన్‌తో చెట్టాపట్టాలేసుకు తిరిగింది. డెనిమ్ జాకెట్, జీన్స్‌తో ఎంతో డిఫరెంట్‌గా కన్పించింది. ఇంతకి ముందుకన్నా ఎంతో హేపీగా కన్పించిన భూమిక గురించే అంతా చర్చించుకుంటు న్నారు. ఇంతకీ ఏమైందో ఈ రోజాపువ్వుకి.



నువ్వా అనుకుంటున్నదేగా?'' జవా చ్చాడు ప్రసాదరావు. అహల్య మొదట అపన ్మకంగా చూసినా, అతను ప్రయాణపు ఏర్పాట్లు స్తుంటే నమ్మకతప్పలేదు.

★ ★ ★

ఒక్కొక్కరింటికీ వెళ్తూవుంటే ప్ర ంచానికి సంబంధించిన కొత్త ద్వారం తెరుచుకుం ున్నట్ట నిపిస్తోంది అహల్యకి. ఇదివరకూ వాళ్లతో బంధు త్వాలున్నాయి, రాకపోకలున్నాయి. కానీ ప్పుడు మొదలైంది కొత్త విశ్లేషణ. అందర్లో ోనూ వాసుకి సమవయస్కులైన పిల్లలున్నారు. ఒక్కొ క్కరిది ఒక్కో సమస్య.

అహల్య అన్న ఇంట్లో ఓ రకం మస్య. కొడుకూ కోడలూ దెబ్బలాడి వేరు ్తారట. అన్నగారు దాన్ని తాత్వికంగానే తీసుకున్నా

''ఎదిగిన పిల్లలు ఎంతకాలం మనని ంటిపె ట్టుకుని వుంటారు? వాళ్లకీ మనకీ ఇం రాక్షన్స్ ఆగిపోయాక కూడా కలిసెలా వు వారు? ఎక్కడ ఇంటరాక్షన్స్ వుంటాయో స జంగానే అటువైపు ఆకర్షించబడతారు అని లాసఫీ మాట్లాడినా-

అహల్య వదిన మాత్రం తన బాధని దా ుకోలేక పోయింది. ''ఎంత అపురూపంగా ంచానే అహల్యా వాడిని? అలాంటిది నా మ ు విష మైంది, భార్య బెల్లమైంది'' అంది.

''రోలొచ్చి మద్దెలతో మొరపెట్టుకు ్నట్టుం దిలే బావా! మా ఇంట్లోనూ ఓ కో ుంది. వాసుమీద పెత్తనం వదులుకోవడానికి ఈవిడ సిద్ధంగా లేదు. ఈవిడ విసుర్లు, కసుర్లు.. ' ప్రసా దరావు నోరిప్పాడు.

నిజమా అన్నట్టు చూసారు అహల్య ల్ని వది నెలు.

ఆ రాత్రి వదినా మరదళ్లు చాలాసేపు మ ట్లాడు కున్నారు.

''ప్రఫుల్ పెళ్లయిన కొత్తలో నేనెంత స్వ ా ప్రవ ర్తించానో తలుచుకుంటే నాకే సిగ్గని ్తోంది అహల్యా! పెళ్లితో వాడికొక వ్యక్తిగత జీవి ం ఏర్ప డింది. అందులోకి నాకు ప్రవేశం లేదు. వాడు నాకు దూరమయ్యాడనిపించి అసూయతో రగిలిపోయేదాన్ని. కోడలి మీద అకారణ ద్వేషం చూపించేదాన్ని. వాళ్లిద్దరి విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకునేదాన్ని. ఇంతలో మీనా ప్రెగ్నెంట్ అవడం, బాబు పుట్టడం జరి గింది. వాడు.. నా మనవడు. నా కొడుకు రక్తం... ఇలా అనుకుంటే నా మనసు ఉప్పొంగిపోయేది. వాడిని ఒక్క క్షణం కూడా వదిలిపెట్టి వుండలేకపో యేదాన్ని. మీనా వాడిని సరిగ్గా పెంచలే దేమో లాంటి ఆలోచనలొచ్చేవి. కొడుకు ఎప్ప టికీ కొడుకు ్నే వుండిపోవాలని మన కోరిక. అతనొక ప్రేమి ుడిగా, చక్కటి భర్తగా, తండ్రిగా ఎదుగుతూ ఫ ంటే సహించలేం. ఏదో ద్రోహం జరిగిపోయినట ్ బాధపడతాం. అహల్యా! ఆఖ రికి ఒకరోజు ా బరస్టయింది. ప్రఫుల్‌ని నిలదీ సింది.

మనకంటూ ర్సనల్ లైఫ్ లేదా? ప్రతి విషయం లోనూ ఆవిడె దుకు తలదూర్చడం? తొమ్మిది నెలలు మోసి కన్నదాన్ని, నా కొడుకుని నేను పెంచుకోలేనా? అంది. ప్రఫుల్‌కి కూడా నా పద్ధతి నచ్చనట్టే వుం ు. మొదట్లో సున్నితంగా చెప్పే వాడు. తర్వాత పెద్ద దెబ్బలాటే అయింది. వాళ్లని వేరే వెళ్లిపొమ్మ ్రు మీ అన్నయ్య''

''అదేంటొది ా? మనవలు మనకి మాత్రం ముద్దు కాదా? ాళ్లని దగ్గరికి తీయటం తప్పా?''

''నేనిదే ప్ర మీ అన్నయ్యని అడిగాను. ఆయన తప్పే అన్నారు. తల్లిదండ్రుల తర్వాతే ఎవరేనానట. ార్యాభర్తల మధ్య తల్లిదండ్రులకీ పిల్లలకీ మధ్య నుబంధాలు పెరిగితేనే స్వచ్ఛమైన కుటుంబ బం ాలు ఏర్పడతాయిట. ఆలోచిం చగా నాకూ దే నిజమనిపించింది. మనం ఏ ప్రేమనైతే వా ుద చూపించామో, దాన్ని నేర్చు కుని వాళ్లు వా పిల్లలమీద ప్రకటిస్తారు''

''మరి మన ?''

''నాకు మీ ్నయ్యా, నీకు ప్రసాదూ లేరా?''

''అంటే పి ుకి పెళ్లిళ్లు చేస్తే మనకి మిగిలేది ఇదేనా?'' ''ఏ మిగలకపోవడమేమిటి? నువ్వు పెళ్లి చేసుకు ువు. వాసు పుట్టాడు. మిగిలిన ఇద్దరూ పుట్ట ు. వాసు పెళ్లయింది. వాళ్లకీ పుడ తారు. మన పెర్‌పెచ్యువేట్ కావడం లేదూ? అదంతా మిగు కదమ్మా''

అహల్య చాల సేపు ఏడ్చింది.

''ఎందుకు ుడుస్తావు అహల్యా! మగవాళ్లలా అంటీ ముట్ట ట్టు వుండేలా మనని పెంచరు. అనుబంధాలు ప్రేమా అంటూ రంగరించిపో స్తారు. సృష్టికి ునమే ఆధారమంటారు. అవన్నీ నిజమేనని నమ్మి ఆరాటపడతాం. కానీ జీ తంలో ఒక్కొక్కమెట్టూ దాటుతుంటే అర్థమవు తుంది మనదంటూ ఏదీ లేదని. మనం దాటిన స్టేజీలన్నీ మన పిల్లలు దాటుతారు. అది మనం చూస్తాం. అందులో మనం ఒరిపిడి పడక్కర్లేదు. ఎవరి జీవితం వాళ్లదనుకుంటే సరి.''

అహల్య ఆలోచనలో పడింది.

అవతలి గదిలో ప్రసాదరావు బావమరిదితో అంటున్నాడు-

''మా కోడలు సృజన చాలా బ్రిలియంట్ చెయిల్డ్. నాకా అమ్మాయిని చూస్తే చాలా ముచ్చ టగా అనిపిస్తుంది బావా! మంచి కల్చరున్న ఫేమిలీ లోంచీ వచ్చింది. వాసుకి చక్కటి జోడీ! కానీ అహల్య ప్రవర్తనే సరిగా లేదు. ఆ అమ్మా యిని సూటిపోటి మాటలంటుంది. అసహ నంతో రగిలిపోతుంది. తను వాసు నుంచి ఏం ఆశిస్తుందో తెలీదు. ఇంట్లో ఇదివరకులేని అశాంతి ఇప్పుడు చోటు చేసుకుంది''

ఆయన సుదీర్ఘంగా నిశ్వసించాడు.

''ఆడవాళ్లని అలాంటి కన్‌ఫ్యూజన్‌లో పడే సింది మనమే ప్రసాద్! వాళ్లకోసం వంటింటిని సృష్టించి, దానికి పట్టాభిషిక్తులని చేసినది ఒక ప్పుడు మనమే. ఇప్పుడు వాళ్లని డ్రాయింగ్ రూందాకా తీసుకురావల్సిన బాధ్యత కూడా మనదే. ఎదిగిన పిల్లల్ని స్నేహితుల్లా చూడమం టారు. కొడుకు స్నేహితుడైనప్పుడు కోడలు స్నేహితుడి భార్యవుతుంది. స్నేహితుడి భార్య ఎలాంటి డీసెన్సీ చూపిస్తామో ఆమె పట్ల కూడా చూపిస్తే ఈ గొడవలు తలెత్తవు. కానీ అదే చెయ్య లేకపోతున్నాం'' అన్నాడు.

★ ★ ★

వదిన జీవితంలో వచ్చిన మార్పుని గమనిం చింది అహల్య. ఇదివరకట్లా చాదస్తంగా పనితో కాలాన్ని గడపడంలేదు. పూజలు కూడా తగ్గాయి. టీవీ చూస్తోంది. పుస్తకాలు చదువు తోంది. మ్యూజిక్ క్లాసులకి కూడా వెళ్తోందట. మార్నింగ్ వాక్, ఈవెనింగ్ వాక్ చేస్తోంది.

ఎలాంటి జీవితం గడపాలని పెళ్లయిన కొత్తలో ఏ ఆడపిల్లయినా అనుకుం టుందో అలాంటిది గడుపుతోంది. కానీ అందులో వెర్రి వుంది. కారణం- ఇప్పుడు అది ఆమె మీద బలవంతంగా రుద్దబడింది.

అహల్యకి తన గమ్యం ఏమిటో స్పష్ట మైంది. అది రెండు విధాలు. తను సృజ నని మరో కూతురిలా ప్రేమించగల గాలి. అప్పుడు కూడా వాళ్ల తమ మధ్య ఇమడలేకపోతే స్వేచ్ఛనివ్వాలి. వదినలా బాధపడుతూ కాదు, నవ్వుతూ.

